


16వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్, ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి



తూప్రాన్ మండలంలోని వెంకటాయపల్లిలో ప్రచారంలో పాల్గొన్న మండలాధ్యక్షుడు బాబుల్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు

# ప్రతిపక్షాలకు గుణపాఠం చెప్పాలి

- కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం
- బీఆర్ఎస్ తూప్రాన్ మండల ఎలక్షన్ ఇన్‌చార్జి విద్యాసాగర్ రావు

తూప్రాన్, నవంబర్ 6 : శాసన సభ ఎన్నికల్లో భారీ మెజార్టీతో సీఎం కేసీఆర్ ఘన విజయం సాధించడం ఖాయమని, గజ్వేల్ నియోజక వర్గంలోనే కాదు రాష్ట్రంలోనే బీఆర్ఎస్ కు తిరుగులేదని తూప్రాన్ బీఆర్ఎస్ మండల ఎలక్షన్ ఇన్‌చార్జి విద్యాసాగర్‌రావు అన్నారు. సోమవారం తూప్రాన్ మండలంలోని వెంకటాయపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ప్రచార తీరు తెన్నులపై తూప్రాన్ మండల బీఆర్ఎస్ నేతలతో సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్‌కు గజ్వేల్ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో ఇచ్చిన మెజార్టీకంటే ఎక్కువ మెజార్టీని ఇచ్చి ప్రతిపక్షాలకు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటమ్మ, ఎంపీపీ స్వప్న వెంకటేశ్ యాదవ్, జడ్పీటీసీ రాణి సత్యనారాయణగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాబుల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భగవాన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, బీఆర్ఎస్ నేతలు రమేశ్, భాస్కర్‌రెడ్డి, రాజిరెడ్డి, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ తూప్రాన్ మండల ఎలక్షన్ ఇన్‌చార్జి విద్యాసాగర్ రావు, నాయకులు




చేగుంట మండలం మక్కరాజిపేటలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ మాసుల శ్రీనివాస్



మక్కరాజిపేట ప్రచారంలో చిందులేస్తున్న గ్రామస్తులు

# ఇంటింటికీ బీఆర్ఎస్.. ముమ్మరంగా ప్రచారం

చేగుంట, నవంబర్ 6 : దుబ్బాక బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచ్‌లు, స్థానికులు మండల ప్రజా ప్రతినిధులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. చేగుంట మండల పరిధిలోని మక్కరాజిపేట,రాయినిచెర్వు గిరిజన తండాలో సోమవారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్, ఎంపీటీసీ బండి కవితవిశ్వేశ్వర్, బింగి గణేశ్, ఇబ్రహీంపూర్ సొసైటీ చైర్మన్ వంటరి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ తనీషా, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, స్థానిక నాయకులు యాదవరెడ్డి, సత్తిరెడ్డి, బక్కి రమేష్, నవీన్, ముప్పిడి రాములు, బోండ్ల నర్సింహులుతోపాటు పలువురు నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. పథకాలతో పాటలు పాడుతూ నృత్యాలు చేశారు.



మక్కరాజిపేటలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



తూప్రాన్ మున్సిపాలిటీలోని 15వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ శ్రీశైలం గౌడ్, బీఆర్ఎస్ నేతలు.

- తూప్రాన్, నవంబర్ 6

# రాజకీయ నిర్ణయాధికారం యువతదే

- నూతన యువ ఓటర్లు ప్రజాస్వామ్యానికి పునాది
- కొత్త ఓటర్లు తొలి ఓటు అనుభూతి పొందాలి
- ఫిర్యాదులపై టోల్ ఫ్రీ నంబర్ 1950కు ఫోన్ చేయాలి
- మెదక్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా
- 'స్వీప్' ఆధ్వర్యంలో యువ ఓటర్లకు అవగాహన సదస్సు




అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా


మెదక్ అర్బన్, నవంబర్ 6: నూతన యువ ఓటర్లు ప్రజాస్వామ్యానికి పునాది అని మెదక్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'స్వీప్' ఆధ్వర్యంలో నిర్వహించిన యువ ఓటర్ల అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని దేశాలకంటే మన దేశంలోనే ఎక్కువ యువత ఉన్నదని, నూతన యువ ఓటర్లు దేశానికి, ప్రజాస్వామ్యానికి పునాదిలాంటి వారన్నారు. ఓటును నిర్లక్ష్యం చేయరాదన్నారు. యువత చైతన్యం కావాలని, రాజకీయ నిర్ణయాధికారం యువతదేనని పేర్కొన్నారు. ఓటు అమ్ముకోవడం నేరమని, ఓటేసి ప్రజాస్వామ్యాన్ని దేశాన్ని గెలిపించాలని కోరారు. ఈసారి ఎన్నికల్లో 80 ఏండ్లు నిండిన వారికి, పీడబ్ల్యూడీ ఓటర్లకు ఇంటి వద్ద నుంచే ఓటు వేసే హక్కు కల్పించినట్లు తెలిపారు. యువత వారి తల్లిదండ్రులకు ఓటు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. కుల, మత, వర్గ, వర్ణ, ప్రాంత, భాష లాంటి తారతమ్య భేదాలు లేకుండా ఓటు వేయాలని తెలిపారు. డబ్బు, మద్యం, ఏదైనా వస్తువుల పంపిణీ జరిగితే, ఫిర్యాదులుంటే 'విజిల్' యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని, వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. కంట్రోల్ రూం టోల్ ఫ్రీ నంబర్ 1950 ఫోన్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. నామినేషన్ వేసిన అభ్యర్థి పూర్తి సమాచారం 'కేవైసీ' యాప్‌లో లభ్యమవుతుందని తెలిపారు. ఈ యాప్‌ను ప్లే స్టోర్ నుం చి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఓటరు జాబితాలో ఉన్న వారందరికీ ఈ నెల 25వ తేదీ వరకు సమాచార స్లిప్పులు అందజేస్తారని తెలిపారు. నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఫొటోతో ఉన్న ఓటరు కార్డు లేదా మరో 13 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకదాన్ని పోలింగ్ స్టేషన్‌కి తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు.

## 13 రకాల గుర్తింపు కార్డులు

ఓటర్ ఐడీ కార్డు, ఆధార్ కార్డు, మహాత్మా గాంధీ గ్రామీణా ఉపాధి హామీ పథకం కార్డు, బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ పాస్ బుక్‌లు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, జాతీయ జనాభా రిజిస్టరు జారీ చేసిన స్మార్ట్ కార్డ్, భారత పాస్‌పోర్ట్, ఫొటోతో ఉన్న పింఛన్ పత్రం, ఉద్యోగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వ సంస్థలు లేదా పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డ్, దివ్యాంగుల గుర్తింపు కార్డు, చట్ట సభల్లో సభ్యత్వాన్ని చూపే అధికారిక గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకొని పోలింగ్ స్టేషన్‌కి వెళ్లి ఓటు వేయాలని తెలిపారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, బ్రహ్మాజీ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్, విద్యార్థినీ విద్యార్థులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఫెన్సింగ్ క్రీడలకు చేగుంట విద్యార్థులు

చేగుంట, నవంబర్ 6: జిల్లా స్థాయి ఫెన్సింగ్ క్రీడలకు చేగుంట ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ హరి ప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. చేగుంటలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో సోమవారం జరిగిన జిల్లా స్థాయి ఫెన్సింగ్ క్రీడలకు ఫాయిల్ విభాగంలో కె.మూర్తి క్, ఎ.దినేశ్, బి.రంజిత్, సాబేర్, వేరే విభాగంలో బి.అజయ్, ఎన్.భాస్కర్, ఎల్.సిద్ధు, ఈపీ విభాగంలో ఎం.పోచయ్య, కె.వంశీ, కె.అజయ్, ఎ.సత్యపాల్ ఎంపికయ్యారన్నారు. జిల్లా స్థాయి ఫెన్సింగ్‌కు కళాశాల విద్యార్థులు ఎంపిక కావడంపై ప్రిన్సిపాల్, అధ్యాపకులు ప్రమీలారాణి, లైబ్రేరియన్ గ్రేస్, తదితరులు విద్యార్థులను అభినందించారు.




విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు